## జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి



**మర్రిపాడు,ఏప్రిల్30,ప్రభాతవార్త** :రాష్ట్రంలో జనరంజకమైన పాలనను అందిస్తున్న వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి దీవించాలని ఆత్మకూరు వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కోరారు. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని కోనసముద్రం, డిసిపల్లి , ఖాన్‌సాహెబ్‌పేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు , వైసిపి నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 2019లో మానిఫెస్టోలో ప్రకటించిన విధంగా 99శాతం అమలుచేసి భారతదేశ రాజకీయ చరిత్రలో ముఖ్యమంత్రిగా తనదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. విద్య, వైద్యం తదితర రంగాల్లో గణనీయమైన మార్పు సాధించారన్నారు. 2022 ఉప ఎన్నికల్లో తమ సోదరుడు , దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి హఠాన్మరణం వలన తాను రాజకీయంలో చేరాల్సి వచ్చిందన్నారు. ఉప ఎన్నికల్లో ఆత్మకూరు ఓటర్లు తనను ఆశీర్వదించి మంచి మెజార్టీ కల్పించారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆత్మకూరు అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, నెల్లూరుపార్లమెంట్ వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేణుంబాక సాయిరెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆర్‌టిఏ మాజీ మెంబర్ అంబటి కృష్ణారెడ్డి, మర్రిపాడు మండల కన్వీనర్ బొర్రా సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, సొసైటీ అధ్యక్షుడు ఎస్.మాధవరెడ్డి, రాష్ట్ర వైసిపి సేవాదళ్ నాయకుడు కృష్ణప్రసాద్‌రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెవుల శ్రీనివాసులు యాదవ్, మండల సేవా సమితి అధ్యక్షుడు చంద్రా నారాయణస్వామి, మండల వైసిపి నాయకులు ఉల్లగంటి శ్రీనివాసులురెడ్డి, వంటెద్దు కృష్ణారెడ్డి, ఖాదర్‌బాషా, నందవరం, డిసిపల్లి ఎంపిటిసి సభ్యులు నూనె ప్రసాద్, టి.దొరసానమ్మ, డిసిపల్లి సర్పంచ్ రేవూరు సుప్రజా గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం రామానాయుడుపల్లి, ఎస్సీకాలనీ, రాంపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

## 10లో రాష్ట్రస్థాయి ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు అభినందన



**నెల్లూరు,ఏప్రిల్30 ప్రభాతవార్త-విద్య** ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో రా ష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన నారాయణ విద్యాసంస్థల విద్యార్థులకు మంగళవారం అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నారాయణ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పొంగూరు శరణి నారాయణ పాల్గొని విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు నూజివీడులోని తమ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థిని ఆకుల వెంకట నాగసాయి మనస్వి 600 మార్కులకు గానూ 599మార్కులు సాదించి రాష్ట్రంలోనే ప్రథమస్థానాన్ని సంపాదించటం జరిగిందన్నారు. అలాగే నెల్లూరు నగరంలోని పాఠశాల విద్యార్థులు వెలుర్థి హర్షిత్ 598మార్కులు స్ధాదించి ద్వితీయ స్థానాన్ని, కందుకూరి మహిక, రాపూరి గణేష్, షేక్.షఫియ, షేక్ .సమీర,మరి ్వన మణికంఠలు 597మారు ్కలతో ద్వితీయ స్థానాన్ని కైవశం చేసుకోవటం జరిగిందన్నారు. అలాగే నెల్లూరు బ్రాంచ్‌నుండి 595మార్కులకు పైగా 28మంది విద్యార్థులు, 590కంటే ఎక్కువగా 246మంది సాధించారని, రాష్ట్రంలోని అన్నీ తమ పాఠశాలలో 91.1 శాతం ఉతీర్ణత సాధింటచం గర ్వకారణమన్నారు. తమ పటిష్ట ప్రణాళిక, సమగ్ర విశ్లేషణ, నిరంతర పరి శీలన, అనుభవజ్ఞులైన అధ్యాపకుల బృందంతో ఇంతటి విజయాలు సాధించగలిగామన్నారు. ఢిల్లీ నుండి రాష్ట్ర దాక అందరి సందర్బాల్లో , అన్నీ పరీక్షల్లో తమ విద్యార్థులు ఉత్తమంగా నిలువటం ఇతర విద్యా సంస్థలకు సాధ్యంకాదన్నారు. ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన వారు భవిష్యత్‌లో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అనంతరం భారీ కేక్‌ను కట్‌చేసి విజయోత్స వాలను జరు పుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల జిఎం మేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, డీన్స్, ప్రిన్సి పాల్స్, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ పూర్తయ్యే వరకు ఎక్స్‌పెండిచర్ టీంలు అత్యంత జాగ్రత్తగా పనిచేయాలి



**నెల్లూరు అర్బన్,ఏప్రిల్30,ప్రభాతవార్త** 2024సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎక్స్ పెండిచర్ టీంలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్ అన్నారు.బుధవారం సాయంత్రం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హరి నారాయణన్,కేంద్ర ఎన్నికల పరిశీలకులతో కలిసి ప్రత్యేక వ్యయ పరిశీలకులు ఈనా నిగమ్ సమావేశమైయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయ్యే వరకు అన్ని ఎన్‌ఫోర్స్ మెంట్ టీంలు నిరంతరం నిఘా పెట్టి పనిచేయాలన్నారు.వేసవి దృష్ట్యా ఆరోగ్యం కూడా చూసుకుంటూ విధులు నిర్వహించారలని సూచించారు.చట్టపరంగా చేసే ఖర్చులు అభ్యర్థుల ఖాతాల్లో వస్తాయని, చట్టవ్యతిరేకంగా నిర్వహిస్తున్న మద్యం,నగదు,వస్తు పంపిణీ సీజ్ చేసి అరి కట్టాలన్నారు.ఉచిత పంపిణీ,యూపీ పేమెంట్స్,మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ప్రత్యేక నిఘా పెట్టి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇప్పటివరకు 2.5కోట్ల నగదు,1.58కోట్ల మద్యం,88లక్షల విలువైన బంగారం,వెండి ఇతర లోహాలను సీజ్ చేసినట్లు చెప్పారు.మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ ద్వారా ఎలక్ట్రానిక్ ప్రకటనలకు అనుమతులు,టీవీ చానల్స్ నిరంతరం పరిశీలిస్తున్నామన్నారు.ఈ సమావేశంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు జ్యోతి మోయ్ భైలింగ్,కంచన్‌రామ్‌మీనా,ప్రసాద్ దత్తాత్రేయ,ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్,ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ్,డిఆర్‌ఓ లవన్న,ఏఎస్పీ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్‌పేట దర్గాను దర్శించుకున్న మేకపాటి వీఎస్‌ఆర్ కుటుంబ సభ్యులు



అనుమసముద్రంపేట, ఏప్రిల్30,ప్రభాతవార్త : ఏఎస్‌పేట మండల కేంద్రంలోని శ్రీహజరత్ రహమతుల్లా నాయబేరసూల్ వారి దర్గాను మంగళవారం ఆత్మకూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి మాతృమూర్తి మేకపాటి మణిమంజరి, నెల్లూరు వైసిపి పార్లమెంట్ అభ్యర్థివేణుంబాక విజయసాయిరెడ్డి సతీమణి వి.సునందారెడ్డి, కుమార్తె నేహారెడ్డిలు దర్శించుకున్నారు. వీరిని స్థానిక నాయకులు దర్గా ముఖద్వారం వద్ద నుండి ఘనస్వాగతం పలుకగా దర్గా ఉపసజ్జాదా జునేద్‌పాషా దొరసానమ్మ గలేఫ్‌ను తలపై పెట్టి ప్రత్యేక దర్శనం చేయించారు. అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంపర్లపాడు గ్రామ పంచాయతీకి ప్రచారంలో పాల్గొనేందుకు తరలి వెళ్ళారు. గుంపర్లపాడులో వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు విక్రమ్‌రెడ్డి , విజయసాయిరెడ్డి ల గెలుపుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్ర చారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన వైసిపి మహిళా నయకులు, ఎంపిపి పద్మజారెడ్డి, మండల జెసిఎస్‌కన్వీనర్ రమేష్‌రెడ్డి, వైసిపి మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి షౌకత్‌అలీ, జకీర్, ముజీర్ , మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## లోకేష్ నేడు నెల్లూరుకి రాక



**నెల్లూరు ఏప్రిల్ 30, ప్రభాతవార్త-వైద్యంన** తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళవారం నెల్లూరు నగరానికి వస్తున్నాడని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి, నగర ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ తెలిపాడు. సాయంత్రం 4గంటల నుంచి 6 గంటల వరకు నగరంలోని వీఆర్సీ క్రీడా ప్రాంగణంలో బహిరంగ సభ ఏర్పాటు చేశామని తెలిపాడు. ఈ కార్యక్రమానికి ప్రధానంగా యువకులతో ఆయన ముఖాముఖి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చాడు.

# సంక్షేమ ప్రధాత జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలి



**కావలి,ఏప్రిల్ 30 ప్రభాతవార్త** సంక్షేమ ప్రధాత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గద్దె నెక్కించాల్సిన అవసరం ఎంతైనా వుందని వైసిపి ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, కావలి అసెంబ్లీ అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణు వర్ధన్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. కావలి పట్టణంలోని 10,11,12 వార్డులలో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అడుగడుగునా జనం నీరాజనం పలుకుతూ స్వాగతం పలికారు. గజమాలలతో సత్కరించారు. మహిళలు హారతులు పట్టారు. ఈ వార్డులలో పూలవర్షం మధ్య ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ ఎన్నికలలో ఎంపిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డిని, కావలి వైసిపి అభ్యర్థిరామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మూడోసారి గెలిపించి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా దీవించాలన్నారు. మళ్లీ జగనన్న ప్రభుత్వం వస్తే తప్ప అభివృద్ధి జరగదన్నారు. నారా చంద్రబాబునాయుడుని జనం నమ్మరన్నారు. టిడిపి, జనసేన, బిజెపి నేతల మాయమాటలకు మోసపోవద్దని పిలుపునిచ్చారు. జగనన్న జిందాబాద్, ప్రతాప్‌రెడ్డి జిందాబాద్, విజయసాయిరెడ్డి జిందాబాద్ అన్న నినాదాలతో హోరెత్తించారు. జనంతో ప్రచార యాత్ర దద్దరిల్లింది. ప్రతి ఒక్కరిని పలకరించారు. డప్పు వాయిద్యాలు, బాణాసంచాల మధ్య స్వాగతం పలికారు. జనంతో ఆ వీధులు కిక్కిరిసిపోయాయి. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డుల ఇన్‌చార్జులు కుందుర్తి కామయ్య, ఆత్మకూరి రాజేష్, చేవూరి కిరణ్, అక్కిలిగుంట మాల్యాద్రి, వైసిపి నేత, ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్ర యాదవ్, వేముల చెన్నకేశవు లనాయుడు, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ,కుందుర్తి శ్రీనివాసులు,పందిటి కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు, కనపర్తి రాజశేఖర్, వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ఎన్నికలకు సర్వం సిద్ధం

**నెల్లూరు అర్బన్,ఏప్రిల్30,ప్రభాతవార్త** 2024 సాధారణ ఎన్నికల ప్రక్రియలో ప్రధానఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ పూర్తయి జిల్లాలో ఎన్నికల బరిలో 129మంది నిలిచినట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎం.హరినారాయణన్ వెల్లడించారు.బుధ వారం ఉదయం కలెక్టరేట్లోని మీడియా కేంద్రంలో జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్‌తో కలిసి కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ పూర్తయి ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రచురించినట్లు చెప్పారు.నెల్లూరు పార్లమెంట్‌కు 14 మంది,కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గానికి 22మంది,కావలిలో 13,ఆత్మకూరు 13,కోవూరు 13,నెల్లూరు సిటీ 15,నెల్లూరు రూరల్ 13,సర్వేపల్లి 13,ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గాల్లో 15మంది మొత్తం 115మంది ఎన్నికల బరిలో నిలిచినట్లు కలెక్టర్ వెల్లడించారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మే నెల 13న పోలింగ్ తేదీ అని,ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటలలోగా పోలింగ్ నిర్వహిస్తామని,సాయంత్రం 6గంటల తర్వాత క్యూలైన్లలో ఉన్న ప్రతి ఒక్కరికి ఓటుహక్కు కల్పిస్తామని కలెక్టర్ చెప్పారు.ప్రతి ఒక్కరూ ఓటుహక్కును తప్పకుండా వినియోగించుకునేందుకు ప్రభుత్వం మే13న సెలవు దినంగా ప్రకటించినట్లు చెప్పారు. ప్రజా ప్రాతినిధ్యచట్టం 126సెక్షన్ ప్రకారం పోలింగ్‌కు 48గంటల ముందు అంటే మే 11న సాయంత్రం 6గంటల వరకు మాత్రమే ఎన్నికల ప్రచారాలకు అనుమతి ఉ టుందని అభ్యర్థులకు సూచించారు.పోలింగ్‌కు 48 గంటల ముందు అన్ని హోటళ్ల,లాడ్జీలను తనిఖీలు చేపడతామన్నారు.జిల్లా బయట ప్రాంతాల నుండి వచ్చిన ప్రతి ఒక్కరూ జిల్లాను విడిచి వెళ్లాలని,ఈ మేరకు రాజకీయ పార్టీల అభ్యర్థులందరూ సహకరించాలని కోరారు.సుమారు 20వేల మంది పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకునేలా ప్రక్రియ కొనసాగుతుందన్నారు.సర్వీసు ఓటర్లకు ఏ నియోజకవర్గాలో



ఓటుహక్కు ఉంటే ఆ నియోజకవర్గాల్లో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.ఫెసిలిటేషన్ కేంద్రాల్లో మే నెల 5నుండి 7వరకు ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు పార్లమెంట్‌కు,అసెంబ్లీకి రెండు వేసేలా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు.229మంది అత్యవసర విభాగాల్లో పనిచేస్తున్న వారు మాత్రం వారికి కేటా యించిన రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో మే నెల 7వ తేదీ ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలన్నారు.భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జిల్లాలోని ప్రశాంతవాతా వర ణంలో స్వేచ్ఛగా,పారదర్శకంగా నిర్వహించేందుకు పక్కాగా ఎన్నికల నియమావళిని అమలు చేస్తున్నా మని, అభ్యర్థులందరూ కూడా జిల్లా యంత్రాగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

**జిల్లాలో ముమ్మరంగా తనిఖీలు......ఎస్పీ**

జిల్లాలో స్వేచ్ఛగా,నిర్భయంగా ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని,చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేశామని ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ పేర్కొన్నారు.జిల్లాలో చేపట్టిన పలు తనిఖీల్లో ఇప్పటివరకు రూ.2.51కోట్లు సీజ్‌చేసినట్లు చెప్పారు.26.50లక్షల మద్యం సీజ్ చేశామ ని,982 మంది రౌడీషీటర్లను బైండోవర్ చేసినట్లు ఎస్పీ వివరించారు.పక్కాగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తున్నట్లు చెప్పారు.శాంతిభద్రతల పరిరక్షణకు 3బిఎస్‌ఎఫ్,4తమిళనాడు స్పెషల్ ఆర్మ్‌డ్ ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేసేందుకు పోలీసులు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి కె.సదారావు,డిపిఆర్‌వో టి.మోహన్‌రాజు,ఇంజనీర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## చేజర్ల మండలంలో టిడిపి ప్రచారంలో ఆనం,వేమిరెడ్డి



చేజర్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త సౌభాగ్యాన్ని కోరుకునే అభివృద్ధి చేసే నేతలకు మద్దతు ఇవ్వండి అని మాజీ మంత్రి ఆత్మకూరు నియోజవకర్గం ఉమ్మడి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నా రు.ఈ సందర్భంగా మంగళవారం ఎన్‌జి అగ్రహారం,మాముడూరు, రెడ్డివారి కండ్రిక,తూర్పుపల్లి, ఒబులాయపల్లి, పాతపాడు, యనమదల, తూర్పు కంభంపాడు,మడపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌డ్డి ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఉపాధ్యాక్షులు కొమ్మి లక్ష్మయ్యనాయుడుతో కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతు గ్రామాలలో విధ్వంసం కోరుకునే వారు ఒకవైపు, సౌభాగ్యాన్ని కోరుకునే వారు ఒకవైపు ఉన్నారని గ్రామస్తులు ఎటువైపు వెళ్లాలో ఆలోచించుకోవాలని సూచించారు.మీ ఆస్తులను కొండలను దోచుకుంటే గ్రామస్తులు ఎందుకు సమర్ధిస్తున్నారో అర్ధం కావడం లేదని అన్నారు.కులమతాలకు అతీతంగా రాజకీయాలలో గత 40 సంవత్స రాల నుండి ఉంటున్నామని అన్నారు.ఎప్పుడు రాజకీయ కులప్రసావన తేలేదని అన్నారు.సోమశిల ప్రాజక్టు పూర్తి చేసి చేజర్ల మండలంలో పలు గ్రామాలలో నీళ్ళు ఇచ్చినట్లు తెలిపారు.మండలంలోని పలు గ్రామాల నుండి ఆత్మకూరు వెళ్లేందుకు రెండు కిలోమీటర్లు బ్రిడ్జిని అప్పారావుపాళెం సమీపంలో నిర్మించినట్లు తెలిపారు. విజయంతో గర్వపడే వారికి శృంగభంగం తప్పదని అన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా 20 లక్షల మందికి ఉద్యోలు కల్పిస్తామన్నారు.ఉద్యోగాలు ఆలస్యమైనే నిరుద్యోగ భృతి 3 వేలు ఇస్తామన్నారు.అనంతరం ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు గ్రామాలలో స్పందన చూస్తుంటే అనూహ్యంగా భారీ మెజార్టీతో ప్రజలు గెలిపిస్తారని తెలుస్తుందని అన్నారు.అడుగడున పూల వర్షం కురిపిస్తు నీరజానాలు పలుకుతున్నారు.గ్రామంలో వృద్దులకు, కూటమి ప్రభుత్వం వస్తే పెన్షన్ 4 వేలు ఇస్తామన్నారు. మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచితంగా ప్రయాణించవచ్చునని చెప్పారు. ఈకార్యక్రమంలో బిజెపి అధికారప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, జనసేన ఆత్మకూరు నియోజ కవర్గం ఇన్‌చార్జి నలిశెట్టి శ్రీదర్,ఆత్మకూరు నియోజవకర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు తాళ్లూరు గిరినాయుడు,మాజీ ఎంపిపిలు రావి పెంచలరెడ్డి,అన్నలూరు శ్రీనివాసులునాయడు, కొమ్మి సిద్దుల నాయు డు,రావి లక్ష్మీనరసారెడ్డి, కొమ్మి రమేష్‌నాయుడు, వేలూరు కేశవచౌదరి, షేక్ సిరాజుద్దీన్, సుదా కర్‌రెడ్డి,జనసేన,బిజెపి,టిడిపినాయకులు పాల్గొన్నారు.

## 1500 కోట్ల డెవలప్మెంట్ విజన్ - ఆదాల



**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** తాను కేవలం ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి రావడం జరిగిందని, సంపాదన కోసం మాత్రం కాదని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేసారు. అరాచకాలు సృష్టించే వ్యక్తి కావాలా? నిరంతరం అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే వ్యక్తి కావాలా? ఒక్కసారి ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు సూచించారు. నేడు నెల్లూరఉ శరవేగంతో అభివృద్ధి చెందుతుందంటే నేను సర్వేపల్లి శాసనసభ్యులుగా పనిచేసిన సమయంలో కృష్ణపట్నం పోర్ట్ నిర్మాణం, అనేక ఆయిల్ పరిశ్రమలు, ఇతర పరిశ్రమలు తీసుకురావడమే కారణమని తద్వారా నేడు 30 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావడం జరిగిందని ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి గుర్తు చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం సాయంత్రం 19వ డివిజన్‌లో ఓపెన్ టాప్ జీపు పై నుండి ఎన్నికల ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన వైసిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అఖండ స్వాగతాన్ని అందించారు. ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి స్థానిక ప్రజలు రెండు చేతులు ఊపి సంఘీభావం తెలిపారు. 19వ డివిజన్ రామలింగాపురం బ్రిడ్జి దగ్గర నుండి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నిర్వహించిన ఎన్నికల రోడ్ షోకు డివిజన్‌లోని ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి వారి సంపూర్ణ మద్దత్తును తెలియజేసారు. 19వ డివిజన్‌లో ఎన్నికల ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన వైఎస్‌ఆర్‌సిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో మాజీ కార్పొరేటర్ నెల్లూరు సునీత ఆమె భర్త సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరు శ్రీనివాసులు నాయుడు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే విధంగా ఆ డివిజన్‌కు చెందిన రామలింగాపురం ఆటో యూనియన్ నాయకులు, మరో 10 కుటుంబాల వారు నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధిని ఆకాంక్షించి స్వచ్ఛందంగా వైసిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. వైసిపిలో చేరిన ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందించి వారందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్యే అబ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మొయిల్లా గౌరీ, జిల్లా అధికార ప్రతినిధి లంకా రామశివారెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ, సునీల్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, 19వ డివిజన్ వైసిపి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మత విద్వేషాలు రెచ్చగొట్టాలని కూటమి చూస్తోంది-ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

**నెల్లూరు రూరల్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** 2014 లో పాదయాత్రలో 600 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన చంద్రబాబు ఆరు కూడా ఆమలు చేయలేదని కర్నూ ల్ ఎమ్మెల్యే ఎమ్ఎ హాఫీజ్ ఖాన్ పేర్కొన్నా రు. నగరంలోని మాగుంట లేఔట్ లో గల జిల్లా వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,నెల్లూరు సిటీ వైయస్సార్సీపి అభ్యర్థి ఖలీల్ అహ్మద్ తో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు నిరుద్యో గులను, మహిళలను,రైతులను మోసం చేసి గద్దెనెక్కాడు న్నారు.అబద్దాలకోరు చంద్రబాబును ప్రజలు నమ్మ దం లేదన్నారు.గత ప్రభుత్వంలో వందల కోట్లు చంద్రబాబుకు ముట్టజెప్పి దొడ్డిదారిన ఎమ్మె ల్సీ పదవి తీసుకుని మంత్రి అయ్యారని నారాయణ ను విమర్శించారు.రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబం అబి.వృద్ది చెందాలని నేరుగా లబ్ది చెందాలని సచివాలయ వ్యవస్థ,వాలంటీర్ వ్యవస్థను అమలుచేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అన్నారు.దళితుల కన్నా ఎక్కువ వెనకబడిన వారు ముస్లింలనీ గ్రహించి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 4% రిజర్వేషన్ ఇచ్చాడు అన్నాడు.ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి మైనార్టీలను రిజర్వేషన్ ను కాపాడు కుం టున్నారన్నారు.ముస్లింల ఆస్తులపైన ముస్లింలు దు స్తులపైన మసీదుల పైన విద్వేషాలను రెచ్చగొట్టాలని



బిజెపి చూస్తుందన్నారు.అలాంటి పార్టీతో చంద్ర బాబు నాయుడు పవన్ కళ్యాణ్ జతకట్టారని తెలిపారు.కులం చూడకుండా మతం చూడకుండా నేరుగా సంక్షేపాలన అందించిన ఘనత తమ నాయ కుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు.ఏపీలో హిందూ ముస్లిం క్రైస్తవులు కలిసి ఉంటే విద్వేషాలు రెచ్చ గొట్టారని బిజెపి చూస్తుంటే వారితో పొత్తు ఎలా పెట్టుకుంటారని చంద్రబాబు నాయుడు ఏండ గట్టా ్టరు రాష్ట్రంలో కులాల మతాల మధ్యలోచిచ్చు పెట్టా లని చంద్రబాబు చూస్తున్నాడన్నారు తమ నాయ కుడు జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర అభివృద్ధి మాత్రమే అజెండా అన్నారు.చంద్రబాబు ముస్లిములను శాశ్వతంగా రాజకీయంగా సామాజికంగా అనగదొక్కాలని చూస్తున్నాడు అన్నారు.టిడిపిలో నెల్లూరు రూరల్ లో ఇన్చార్జిగా ఉన్న అజీజ్‌కు ఎందుకు టిక్కెట్టు ఇవ్వలేదని ప్రశ్నించారు.ముస్లింలను మోసం చేయ డం చంద్రబాబు నైజమైతే తమ నాయకుడు జగన్ ముస్లింలకు చట్ట సభల్లో స్థానంతో పాటు చైర్మన్లు ఇతర పదవులు ఇచ్చి గౌరవించారన్నారు.తమ నాయకుడు పేదల సంక్షేమం కోసం ఏడాదికి 70 వేల కోట్లు ఖర్చు చేస్తే మరో శ్రీలంక అన్న చంద్రబాబు నాయుడు ఏడాదికి 150 వేల కోట్లు ఎలా మేనిఫెస్టో లో ప్రకటిస్తారన్నారు.ఏడు మంది ఎమ్మెల్యే అభ్యర్థులకు ఒక రాజ్యసభలో ము స్లింలకు స్థానం కల్పించిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీది అన్నారు.సామాన్యుడు అయిన ఖలీల్ అహ్మద్ కు నెల్లూరు సిటీ అభ్యర్థిగా సీటు ఇచ్చి ముస్లింలను గౌరవించిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు.తమ స్వార్థం కోసం పార్టీలు వీడుతున్న వారి వల్ల పార్టీకి ఎలాంటి నష్టం లేదని ప్రజలందరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారన్నారు.దేవుని దయతో ప్రజల ఆశీర్వాదంతో ఖలీల్ అహ్మద్ విజయం తధ్యమ న్నారు.నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి తో పాటు ఏడు అసెంబ్లీ స్థానాలు జిల్లాలో వైయస్సార్ కాంగ్రె స్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడం ఖాయమన్నారు.రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన ఉద్యోగ కల్పన, సంక్షేమం,అభివృద్ధి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమైందన్నారు.ఈ విషయంపై తనతో చర్చకి సిద్ధమా అని సవాల్ విసిరారు.

## కావ్య కృష్ణారెడ్డికి ప్రజలు, దివ్యాంగులు అండగా ఉండాలి



**కావలి రూరల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గ ఉమ్మడి టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డికి కావలి నియోజకవర్గ ప్రజలు, దివ్యాంగులు అండగా వుండాలని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు మండవ వెంకట్రావు తెలిపారు. కావలి రూరల్ మండలంలోని ఆర్‌సిపాళెం, కొత్తపల్లి, సిరిపురం గ్రామాలు, కావలి పట్టణంలోని వెంగళరావునగర్, ఇందిరా నగర్, తుఫాన్‌నగర్ తదితర ప్రాంతాలలో మంగళవారం మండవ వెంకట్రావు, దివ్యాంగులు ఇంటింటికి వెళ్లి కావ్య కృష్ణారెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. అనంతరం మండవ వెంకట్రావు మాట్లాడుతూ కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కావ్య కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ముఖ్యంగా తుమ్మలపెంట రోడ్డు, వైకుంఠపుర బ్రిడ్జి, కావలి ట్రంకురోడ్డు, రక్షిత మంచినీటి సరఫరా వంటివి పూర్తి చేయాలంటే కావ్యను గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల ప్రయోజనాలు వివరించారు. రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో దివ్యాంగులకు అన్ని రకాల పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. దివ్యాంగులందరూ రానున్న ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అలాగే నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడి టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కూడా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు నన్నూరి మాధవరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోడూరు సోమయ్య, దగదర్తి మండల అధ్యక్షులు శెట్టిపల్లి రామయ్య, పట్టణ కార్యదర్శి జాన్‌సురేష్, నాయకులు ప్రళయకావేరి మస్తానమ్మ, కృపమ్మ, కుమారి బాబు, కుమారి చిన్న తదితరులు పాల్గొన్నారు.

## గాజు గ్లాసు గుర్తు రావడం చాలా సంతోషంగా ఉంది



**కావలి రూరల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పసుపులేటి సుధాకర్‌కు ఎన్నికల గుర్తు గాజు గ్లాసు రావడం చాలా సంతోషంగా వుందని పసుపులేటి సుధాకర్ సతీమణి పసుపులేటి సుగుణమ్మ తెలిపారు. ఎన్నికల సంఘం పసుపులేటి సుధాకర్‌కు గాజు గ్లాసు గుర్తు ప్రకటించడంతో మంగళవారం పసుపులేటి సుగుణమ్మ కావలిలో వేంచేసివున్న శ్రీ కలుగోళమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పిఎస్‌ఆర్ కార్యాలయంలో కార్యకర్తలకు, నాయకులకు స్వీట్లు పంచి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం సుగుణమ్మ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో ప్రజలు పసుపులేటి సుధాకర్‌ను స్వచ్ఛందంగా గెలిపించబోతున్నారని కానీ కొంతమంది కావాలని పనిగట్టుకొని నామినేషన్ విత్‌డ్రా చేసుకొని వెళ్లిపోతారని దుష్ప్రచారం చేయడం దారుణమన్నారు. ఈ దుష్ప్రచారాలకు ఇంతటితో స్వస్తి చెప్పాలని కోరారు. జరగనున్న ఎన్నికలలో ఖచ్చితంగా గెలుపొంది కావలి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హ్యాట్రిక్ విజయానికి సహకరించాలి



**కావలి రూరల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి హ్యాట్రిక్ విజయానికి సహకరించాలని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి కుమార్తె సంహితరెడ్డి, అల్లుడు అఖిలేష్ రెడ్డిలు విజ్ఞప్తి చేశారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 3వ వార్డులో ఆ వార్డు ఇన్‌చార్జ్ మండలి కృష్ణారావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసిపి పార్టీకి మద్దతు ఇచ్చి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగాలంటే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని, విజయసాయిరెడ్డిలను గెలిపించుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలన్నారు. మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని చేసుకోవాలని కోరారు. వార్డు ప్రజలు ఎమ్మెల్యే కుమార్తె, అల్లుడుకు అపూర్వస్వాగతం పలికారు. వైసిపి మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా నాయకులు నాయబ్ రసూల్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్వాడీ సోదరులకు అండగా ఉంటాం



**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** నగరంలోని మార్వాడీ సోదరులకు తాము అండగా ఉంటామని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వైఎస్‌ఆర్‌సిపి యువనేత, పార్టీ నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి భరోసా ఇచ్చారు. ఈ మేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నగరంలోని 47వ డివిజన్, చిన్న బజార్ ప్రాంతంలో స్థానిక కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ పార్టీ నేతలతో కలిసి పలు అపార్ట్మెంట్లు, షాపులకు తిరిగి వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. నెల్లూరు అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎంపిగా తన తండ్రి విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా ఖలీల్ అహ్మద్‌ని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్‌సిపి ప్రజాప్రతినిధులు కృషితో అపోలో బీడీ సెంటర్, అపార్ట్మెంట్స్‌కు త్వరలో రహదారి నిర్మాణం కానుందని తెలుసుకొని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, అన్ని వర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని అన్నారు. ప్రజలంతా కలిసి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని విన్నవించారు.

**అపోలో బీడీ సెంబర్‌లో త్వరలో రోడ్డు నిర్మాణం.** స్థానిక కార్పొరేటర్ రామకృష్ణ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో 5 కోట్లుతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. అలాగే చిన్న బజార్ సెంటర్‌లో దాదాపు 10 అపార్ట్మెంట్స్‌లో మార్వాడీ సోదరులు నివాసం ఉంటున్నారని, రహదారి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వైసిపి ప్రభుత్వ హయాంలో రహదారి నిర్మాణానికి సంబంధించి శాఖాపరమైన పనులు పూర్తయ్యాయని, టెండర్లు ఆహ్వానించినట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం నిర్మాణం కానుందని అన్నారు. దీంతో 15 ఏళ్ల నాటి ఈ ప్రాంత వాసుల కల నెరవేరబోతుంతుందని అన్నారు. ఈ విషయం తెలియడంతో అపార్ట్మెంట్ వాసులంతా వైసిపి పట్ల కృతజ్ఞతా భావంతో ఉన్నారని అన్నారు. ప్రచారంలో స్థానిక నేతలు దండుపాణి సురేష్, లక్ష్మి, ప్రగతి, ఇందిర, ఉమ్మెహాని, పద్మావతి, జిల్లా పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు మెయిల్ల గౌరి, కర్తం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టండి



**పొదలకూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని ఏడిఏ మారుతీ దేవి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పొదలకూరు, మరుపూరు, బిందవోలు, ఇనుకుర్తి గ్రామాలలో రైతు శిక్షణ కేంద్రం నుంచి ఏడిఏ మారుతీ దేవి, ఏఓ శైలజ, ఎఓ బిఎస్ చక్రవర్తి, మండల వ్యవసాయాధికారి గీతా కుమారి రైతాంగానికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ మారుతీ దేవి మాట్లాడుతూ నీటి వసతి తక్కువగా ఉన్నప్పుడు ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని తెలిపారు. బోర్ల క్రింద ఈ సీజన్‌లో వరికి ప్రత్యమన్యాయంగా ఆరుతడి పంటలైనటువంటి జొన్న, మొక్కజొన్న, సజ్జ, వేరుశనగ, నువ్వులు, పెసర, మినుములు, అలసంద తదితర పంటలను సాగు చేసుకోవాలని రైతులను కోరారు. ఈ పంటలకు నీటి అవసరం వరి పంట కన్నా 5 నుండి 6 రెట్లు తక్కువ, సాగు ఖర్చు కూడా తక్కువ ఆదాయము మాత్రం వరి పంట కన్నా ఎక్కువగా ఉంటుందన్నారు. మే నెల 15 తరువాత వేరుశెనగ, నువ్వులు వేసుకోవచ్చునన్నారు. ఏఓ చక్రవర్తి మాట్లాడుతూ జూన్ నెలలో పంట వేయాలనుకున్న వారు జొన్న, మొక్కజొన్న, వేరుశెనగ, నువ్వులు, సజ్జ, మినుములు, పెసర్లు వంటి ఆరుతడి పంటలను సాగు చేసుకోవచ్చునని తెలిపారు. ఏఓ శైలజ మాట్లాడుతూ వేసవి దుక్కులు, పచ్చిరొట్ట ఎరువులు ఆవశ్యకతను తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు ఏఈఓ వై. నాయక్, విఎఎలు చంద్రశ్రీ, కె.వి గోవర్ధన్, సాయి గణేష్, కెపి శివ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీంల అభివృద్ధికి పాటుపడేది టిడిపియే



**పొదలకూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ముస్లీంలు అభివృద్ధి చెందాలన్నా వారికి రక్షణ ఉండాలన్నా ఒక్క టిడిపి ప్రభుత్వంలోనే అది సాధ్యమని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోడలు సోమిరెడ్డి శృతి రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని సంగం రోడ్డు మార్గంలో మండల ముస్లీం మైనారిటీ సీనియర్ నాయకుడు జన్నీర్ నివాసంలో ముస్లీంల ఆత్మీయ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన శృతి రెడ్డికి ముస్లీం మహిళలు శాలువలతో, పూలదండలతో, బహుమతులతో సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో ముస్లీంలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ ప్రభుత్వంలో కర్నూలులో ముస్లీం కుటుంబం సామూహికంగా ఆత్యహత్యకు పాల్పడిన ఘటన నేటికి ముస్లీంలు మరచిపోలేదన్నారు. వైసిపి ప్రభుత్వంలో ముస్లీంలకు చెందాల్సిన పథకాలు అందాల్సిన పథకాలు ఒక్కటి కూడా అందడం లేదని అస్తవ్యస్తంగా ఉందని ఆమె వ్యాఖ్యానించారు. టిడిపి ప్రభుత్వంలో ముస్లీంకు వారి సాంకేతిక అభివృద్ధికి 750 కోట్ల రూపాయిలు చంద్రబాబు నాయుడు కేటాయించిన విషయాన్ని ఆమె గుర్తు చేసారు. అలాగే పొదలకూరు మండలంలో 50 మసీదులు మరమ్మత్తులకు 5 ఏళ్ల కాలంలో 25 లక్షల రూపాయిలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మంజూరు చేయించారని తన మామగారైన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సర్వేపల్లి అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడ్డారని ఆమె అన్నారు. ఎందరో పేద మహిళలకు కుట్టు మిషన్లు ఇచ్చి ఆర్థికంగా నిలబెట్టారన్నారు. అటువంటి ప్రజానాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని, రాష్ట్రంలో చంద్రన్న ముఖ్యమంత్రి కావాలని ఇందుకోసం అందరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ముస్లీం నాయకుడు జన్నీర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పట్టణంలోని ముస్లీం పెద్దలు అధికసంఖ్యలో హాజరైయ్యారు. హాజరైన ముస్లీం పెద్దలు అందరికి జన్నీర్ ఆయన కుటుంబ సభ్యులు పేరుపేరున వేదిక పైకి ఆహ్వానించి సన్మానించారు. వీరందరిని శృతి రెడ్డి అభినందించింది.

## మహిళా బాధితులను అన్ని విధాల ఆదుకునేందుకు వన్‌స్టాఫ్ సెంటర్ ఏర్పాటు



**నెల్లూరు టౌన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** వివిధ రకాలుగా అన్యాయానికి, మోసానికి గురైన మహిళా బాధితులకు అన్ని విధాలుగా రక్షణ, ఆశ్రయం కల్పించి తగిన కౌన్సిలింగ్ చేసి న్యాయం చేసేందుకే వన్ స్టాఫ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి పేర్కొన్నారు. జడ్జి ఆధ్వర్యంలో మంగళవారం వన్ స్టాఫ్ సెంటర్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ జిల్లా స్థాయిలో మహిళలపై అత్యాచారానికి గురైన వారికి వైద్య న్యాయ మానసిక పరమైన వారికి కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ఏర్పాటు జరిగిందని అన్నారు. 18 సంవత్సరాల లోపు ఆడ పిల్లలపై జరుగు అరాచకాలు, కుల, తరగతి, మత విచక్షణ లైంగిక వేదింపులు, వివాహితులపై జరిగే వేదింపులు, బాలల యొక్క రక్షణ కొరకు వన్‌స్టాఫ్ సెంటర్ ఏర్పాటు చేయడమైందని అన్నారు. గృహహింస చట్టం కింద సంబంధిత బాధితులకు డీవీ యాక్ట్ కౌన్సిలర్స్ ద్వారా ఉచిత కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారని, ఎవరికైనా సమస్యలు ఉంటే తమ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదిస్తే తాము తగిన సూచనలు, సలహాల అందజేస్తామని అన్నారు. అలాగే బాధితుల కేసులకు సంబంధించిన లాయర్ అవసరమైతే లోక్ అదాలత్ ద్వారా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒన్ స్టాఫ్ సెంటర్ ఏవో ఎస్‌కే షహనాజ్, కమల, వన్ స్టాఫ్ సెంటర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుల ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి.



**కొడవలూరు ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** తెలుగుదేశం ప్రభుత్వం, సామాన్యుల.. ప్రభుత్వం., సంక్షేమం అభివృద్ధి సమపాలల్లో, సమర్థవంత చేసే ఏకైక నాయకుడు, చంద్రబాబు నాయుడు అని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే కోవూరు నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేస్తానని, పల్లెలను... పట్టణాలుగా చేసుకోవచ్చునని కోవూరు ఉమ్మడి ఎన్డీఏ కూటమి అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యాఖ్యానించారు. కొడవలూరు మండలం, ఆలూరుపాడు గ్రామ పంచాయితీ పరిధిలోని మానేగుంటపాడు, రెడ్డిపాలెం గ్రామలను మంగళవారం స్థానిక నాయకులతో కలసి ఏన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమె మాట్లాడుతూ ఆలూరుపాడు, మానేగంటపాడు గ్రామా నాయకులు, గ్రామానికి ఆర్టీసి బస్సు సౌకర్యం లేదని తెలిపారు. నేను అధకారంలోకి వస్తే, ఖచితంగా పార్లపల్లి వచ్చే, ఆర్టీసి బస్సును, ఈ గ్రామానికి వచ్చే విధంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. రెడ్డిపాలెం గ్రామం, మా అమ్మమ్మ ఊరు అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజల ప్రభుత్వం అని వెల్లడించారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి సాధించాల అంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి అన్నారు. " బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారింటీ "లోని సంక్షేమ పథకాలను అంశాలను గ్రామ ప్రజలకు వివరించారు. అంతేకాక నియోజకవర్గంలో ఎక్కడకి వెళ్లినా త్రాగు నీరుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అంతేకాక డైనేజ్ సరిగా లేదన్నరు. ఒక్కొక్క చోట సరిగా వీది దీపాలు లేకుండా గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదం వ్యాం చేశారు. రాజకీయం అంటే ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యలు తీర్చే విధంగా ఉండాలే తప్పా, ప్రజలను ఓటు కోసం ప్రజలను మోసగించకుడదు అని పేర్కొన్నారు. ముఖ్యంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇఫ్‌కో సేజ్ పరిశ్రమలను మండలంలో తీసుకోచ్చి, తద్వారా నియోజకవర్గంలోని యువతీ, యువకులకు ఉద్యోగ అంకాశాలు కల్పించాలన్నది అయన కల అని అన్నారు. కాబట్టి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థినిగా నన్ను గెలిపించాలని కోరారు. మీ ఓటును సైకిల్ గుర్తుకు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మరేంద్రరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కోదూరు సుధాకర్‌రెడ్డి, యాల్లాయపాలెం ఎంపీటీసీ గరికపాటి రాజేంద్ర, మిక్కిలింపేట గ్రామ సర్పంచ్ కోదూరు చంద్రశేఖర్‌రెడ్డి, చెక్కా మధన్‌మోహన్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## వేమిరెడ్డి దంపతుల్ని ఆశీర్వదించండి



**బుచ్చి ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో 13 వవార్డులో బాబుషూరిటి, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపినాయకులు పుట్టా సుబ్రమణ్యంనాయుడు, నెల్లూరు ద్వారకనాద్‌రెడ్డి, పుట్టా లక్ష్మీకాంతమ్మ, మాజీ ఎంపిటిసి నెల్లూరు పూర్ణిమారాధ, నెల్లూరు దయాకర్‌రెడ్డి, కోవూరు నియోజవకవర్గం రజక సాదికార పార్లమెంట్ సభ్యులు వల్లూరు శ్రీనివాసులు మాట్లాడుతు బాబుషూరిటి, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించిందని అన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంపిగా, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందనివారు పేర్కున్నారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు పాల్గోన్నారు.

### Format C-1
( for candidate to publish in Newspapers, TV )

**Declaration about criminal cases**

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the candidate : Kakani Govardhan Reddy, House No:1-23, Thoderu Village, Thoderu Gram Panchayat, Podalakur Mandal, SPSR Nellore District.

Name of political party : YSR Congress Party

Name of Election : Election to Andhra Pradesh Legislative Assembly- 2024

Name of Constituency : 119 - SURVEPALLI

I, Kakani Govardhan Reddy a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No. | Pending Criminal Cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No. and status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed |
| 1 | Hon'ble Judge, Special Court, Vijayawada | CC No 24 of 2020 No FIR was filed as it is a private case | Sec. 500 of IPC Description: Defamation Case (Private Case) | NIL | NIL |
| 2 | Hon'ble Judge, Special Court, Vijayawada | CC No.3361/19 | Sec 120B, 468,469,471 and 506 of The IPC1860 Sec 65 and 71 of The I.T.Act Description: Fake Documents | NIL | NIL |
| 3 | Hon'ble Judge, Special Court, Vijayawada | CC No.69 of 2018 Charge Sheet Filed | Sec 143,188,341 and 149 of The IPC 1860 Description: Unlawful Assembly | NIL | NIL |
| 4 | Hon'ble 2nd Additional Judicial Magistrate of First Class Court, Nellore | C.C.No.59 of 2017 Charge Sheet Filed | Sec 34 (a), 37 (A) and 37 (3) of The AP Excise Act 1968 Sec 420, 487 and 120(B) of The IPC 1860 Description: Spurious Liquor | NIL | NIL |
| 5 | Hon'ble 2nd Additional Judicial Magistrate of First Class Court, Nellore | C.C.No.58 of 2017 Charge Sheet Filed | Sec 34 (a), 37 (A) and 37 (3) of The AP Excise Act 1968 Sec 420, 487 and 120(B) of The Indian Penal Code 1860 Description: Spurious Liquor | NIL | NIL |
| 6 | Hon'ble 2nd Additional Judicial Magistrate of First Class Court, Nellore | C.C.No.57 of 2017 Charge Sheet Filed | Sec 34 (a), 37 (A) and 37 (3) of The AP Excise Act 1968 Sec 420, 487 and 120(B) of The IPC 1860 Description: Spurious Liquor | NIL | NIL |
| 7 | Hon'ble 2nd Additional Judicial Magistrate of First Class Court, Nellore | C.C.No.56 of 2017 Charge Sheet Filed | Sec 34 (a), 37 (A) and 37 (3) of The AP Excise Act 1968 Sec 420, 487 and 120(B) of The IPC 1860 Description: Spurious Liquor | NIL | NIL |

**Sd/- Kakani Govardhan Reddy**
119 - SURVEPALLI
**Assembly Constituency**

## సర్వసభ్య సమావేశానికి వైద్యాధికారులు గైర్హాజరు



**సైదాపురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన సైదాపురంలోని స్థానిక సమాఖ్య కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి వైద్యాధికారులు గైర్హాజరు కావడంతో ప్రజాప్రతినిధులు గ్రామాల్లోని ఆరోగ్య సమస్యలు ఎవరికి చెప్పాలో అర్థం కాక ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అత్యవసర సేవలకు సంబంధించిన తాగునీరు, వైద్యం, పారిశుధ్యం జాతీయ గ్రామీణ ఉపాధి పథకంపై ఎంపీపీ పలుగోటి పెంచలమ్మ అధ్యక్షతన మంగళవారం మండల స్థాయి అధికారులకు, ప్రజాప్రతినిధులకు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అయితే ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు హాజరైనప్పటికి ఎండ తీవ్ర నేపథ్యంలో ప్రజలకు అత్యవసరమైన వైద్యశాఖపై చర్చలు జరగాల్సినప్పటికి ఈ సమావేశానికి సైదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గిద్దలూరు ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వైద్యాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తూ సమీక్ష సమావేశానికి గైర్హాజరు కావడంతో ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో వైద్య శాఖపై చర్చలు జరగలేదు. అనంతరం సమావేశం ముగిసే సమయానికి సైదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వైద్యాధికారి వచ్చి తీరిగ్గా కూర్చొని ఎటువంటి చర్చల్లో పాల్గొనకుండా వెళ్లారు. మండలంలో ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరిగ్గా అందుబాటులో లేకుండా విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న వైద్యాధికారులపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



**సైదాపురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సైదాపురం ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు ప్రశాంతంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల్లో పాల్గొని ఓటు వేసే విధంగా వారికి విశ్వాసం కల్పించేందుకు మండల పరిధిలోని సైదాపురం, చాగణం, మర్లపూడి, చీకవోలు, ఊటుకూరు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎస్సై విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో మంగళవారం కవాతు నిర్వహించారు. ప్రజలు తమలో ఉన్న భయాన్ని వీడి నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు.

## రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలి



**సైదాపురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని ఓడించి తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వెంకటగిరి నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు బోయిన రమేష్, తిరుపతిపార్లమెంటు అధికార ప్రతినిధి కోడూరు వెంకటేష్ తెలిపారు. మండల పరిధిలోని తుమ్మలతలపూరు, మలిచేడు, దేవరవేమూరు, కలిచేడు, గ్రామాల్లోని దళిత వాడలో టీడీపీ శ్రేణులు ఎన్నిక లప్రచారంనిర్వహిం చారు. ఈ కార్యక్రమంలోగూండాలమస్తానయ్య, చెరుకూరిబాబుతదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నుండి వైసిపిలోకి వలసలు



**సీతారామపురం ఏప్రిల్ 30 ప్రభాత వార్త :** సీతారామపురం మండలంలో టిడిపి నుండి వైసిపిలోకి వలసలు జోరందుకు న్నాయి. ఇందులో భాగంగా మంగళవార ం సీతారామపురం మెయిన్ బజార్‌కి చెందిన టిడిపి సానుభూతిపరుడు కారంశెట్టి మహేష్ ను ,వైసిపి యువనేత మేకపాటి అభినవరెడ్డి, మాజీ జడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ పిసి అల్లూరురాజు, మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డిల సమక్షంలో వైసిపి కండువా కప్పుకున్నారు. కారంశెట్టి మహేష్ తన వర్గానికి చెందిన సుమారు 20 కుటుంబాలకు చెందిన టిడిపి వారిని వైఎస్‌ఆర్‌సిపిలోకి చేర్పించారు. వీరందరికి మేకపాటి అభినవ్‌రెడ్డి, వైసిపి కండువాకప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతు జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై రాష్ట్రంలో ప్రతి పేద బగుడు బలహీన వర్గాలు జగనన్న పాలనలో సంతోషంగా ఉన్నారని అందుకోసం జగనన్నకు తోడుగా నిలబడాలన్న ఉద్దేశంతో వైఎస్‌ఆర్ పార్టీలోకి చేరామని రాబోయే ఎన్నికలలో జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవడానికి ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో కార్యకర్తలు వైసిపి నాయకులు పాల్గోన్నారు.

## వైస్ సర్పంచ్ గుంజి మల్లిఖార్జున టీడీపీలోకి



**నెల్లూరు ఏప్రిల్ 30, ప్రభాతవార్త-వైద్యం** అల్లూరు మండలం, నార్త్ ఆము లూరు పంచాయతీకి చెందిన వైస్ సర్పంచ్ గుంజి మల్లికార్జున, 3వ వార్డు సభ్యుడు గుంజి రమణమ్మలు, మంగళవారం నగరంలోని మాగుం టలేఅ వుట్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర నివాసంలో, రవిచంద్ర సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టీడీపీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించాడు.

## ఆదాలకు అండగా 30 కుటుంబాలు



**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** నియోజకవర్గంలోని 38వ ము న్సిపల్ కార్పొరేషన్ డివిజన్ పరిధిలోని ఫతేఖాన్ పేట నుంచి 30 కుట ఉంబాల వారు స్వచ్ఛందంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేర కు మంగళవారం వైసిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమ క్షంలో ఆ డివిజన్ ఇంచార్జి దాసరి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో చిట్టిబోయిన నరేష్, కె. సాయి, శరత్ తదితరులు వారి మిత్రబృందం సభ్యులతో వైఎస్ఆ ర్‌సిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. రూరల్ నియోజకవర్గం అభివృద్ధిని ఆకాంక్షించి స్వచ్ఛందంగా వైసిపిలో చేరిన ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందించి వారందరికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నానని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. భవిష్యత్తులో వారందరికీ అన్ని విధాల సంపూర్ణ సహాయసకారాలు అందించి పార్టీలో వారికి గౌరవ ప్రదమైన ప్రాధాన్యత ఇవ్వడం జరుగు తుం దని, ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు సిహెచ్ హరిబాబు యాదవ్, నియోజకవర్గ పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, వేమిరెడ్డి అశోక్ రెడ్డి, ధారా వంశీ, ఆలీం, 38వ డివిజన్ వైఎస్ ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాటను విడుదల చేసిన వీపిఆర్



నెల్లూరు ఏప్రిల్ 30, ప్రభాతవార్త-వైద్యంఎన్డీయే కూటమి ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల సురేష్‌పై, రచయిత మురళీమోహన్‌రాజు రచించిన పాటను, మంగళవారం నగరంలోని మాగుంటలేవుట్‌లో ఉన్న రాజ్యసభ సభ్యుడు, తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో, ఆయన చేతుల మీదుగా పాట సీడీని ఆవిష్కరించాడు. ఈ సందర్భంగా వీపిఆర్ రచయిత, సంగీత దర్శకుడు, వారి బృందాన్ని ప్రశంసించి, అభినందనలు తెలిపాడు. టీడీపీ నేత కాటంరెడ్డి రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముత్తుకూరు మండలంలో పలు కుటుంబాలు టీడీపీలోకి



నెల్లూరు ఏప్రిల్ 30, ప్రభాతవార్త-వైద్యం : సర్వేపల్లి నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఆ నియోజకవర్గానికి చెందిన పలు మండలంలో, పలు గ్రామాలకి చెందిన వైసీపీ నేతల కుటుంబాలు కుటుంబాలు స్వచ్ఛందంగా టీడీపీ తీర్థం పుచ్చుకుంటున్నారు. అందులో భా గంగా మంగళవారం నగరంలోని వేదాయపాళెంలో ఉన్న తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి, సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాసంలో, చంద్రమోహన్‌రెడ్డి సమ క్షంలో టీడీపీలో చేరారు. వారందరికీ సోమిరెడ్డి పసుపు కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించాడు.

## మహిళలకి స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు



**నెల్లూరు ఏప్రిల్ 30, ప్రభాతవార్త-వైద్యం** టీడీసీ అధి కారంలోకి రాగానే ప్రత్యేకంగా మహిళల అభ్యున్నతి కో సం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లని నారాయణ ఏర్పా టు చేస్తాడని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి, నగర ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ కుమార్తె షరణి తెలిపారు. మంగళవారం నగరంలోని 11వ డివిజన్లో షరణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో నేను ఎక్కడ పర్యటిస్తున్నా ఆయా ప్రాంత ప్రజలు ఎంతో ఆప్యా యంగా పలికరించడం ఎంతో సంతోషంగా ఉంటోంద న్నారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, టీడీపీ అధికారంలోకి వస్తే తమ సమస్యలు తీరిపోతాయని స్థానికులే చెపు తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారనే విషయం వారి మాటల్లోనే తెలిసిపోతోందని ఆమె అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని, నగరంలో నారాయణ హయాంలో నిర్మించిన ముస్లిం మహిళల కోసం నిర్మించిన ఘోషా ఆసు పత్రిని పునరుద్ధరిస్తారన్నారు. నిరుపయోగంగా ఉన్న టిడ్కో ఇళ్ళని మరమ్మత్తులు చేయించి ప్రతి పేదవాడికి అందేలా నారాయణ చర్యలు తీసుకుంటాడన్నారు. తల్లికి వందనం పేరుతో ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15వేలు అందించేందుకు చంద్రబాబు సిద్ధంగా ఉన్నాడన్నారు. అలాగే ఏడాదికి మూ డు గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం టీడీపీ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉద్యోగావకాశాలు చంద్రబాబు కల్పిస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## వివాహానికి రూ.50వేలు కాదు, రూ.లక్ష



**నెల్లూరు ఏప్రిల్ 30, ప్రభాతవార్త-వైద్యం** ని రుపేద కుటుంబాల్లోని ఆడబిడ్డల వివాహానికి చంద్రన్న పెళ్ళి కానుక పథకం ద్వారా రూ. 50 వేలు కాదని, రూ. 1 లక్ష, టీడీపీ ప్రభుత్వం అది కారం చేపట్టగానే అందించనుందని, తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి, నగర ఎమ్మెల్యే అభ్యర్థి పొం గూరు నారాయణ సతీమణి రమాదేవి తెలిపారు. మంగళవారం నగరంలోని 52వ డివిజన్లోని రంగనాయకులస్వామి ఆలయం, గొల్లవీధి, 13వ డివిజనులో బాలాజీనగర్, పాతచెప్పుల ఫ్యాక్టరీ ప్రాంతాల్లో రమాదేవి ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడి స్థానికులు పింఛన్లు, రోడ్లులాంటి పలు సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే నారాయణ అర్హులైన అందరికి ఇళ్ళు, పింఛను అందచేస్తాడన్నారు. గతంలో చంద్రబాబు ప్రవేశపెట్టిన నిరుపేద కుటుంబంలో ఆడపిల్లల వివాహానికి భారం కాకూడదనే ప్రవేశపెట్టిన పెళ్లి కానుక పథకం ద్వారా రూ. 50 అందచేసేవారని, ఆ పథకాన్ని ఈ వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. రూ.50వేలని రూ.1లక్ష చంద్రబాబు పెంచాడన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, నగర ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణని, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలని గెలిపించాలన్నారు.

## ఉదయగిరిలో మేకపాటి నిహారికరెడ్డి ఎన్నికల ప్రచారం



**ఉదయగిరి,ఏప్రిల్30,ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరిలోని దేవలాలగడ్డ తదితర ప్రాంతాల్లో ఉదయగిరి నియోజకవర్గ వైసీపీశాసనసభ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కోడలు మేకపాటి నిహారికారెడ్డి మామయ్య గెలుపుకొరకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చేజర్ల సుబ్బారెడ్డి,మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని,ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ఆమెకు తెలిపారు.మహిళలు హారతులతో స్వాగతం పలికి ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వారికి వివరిస్తూ వైసీపీ మేనిఫెస్టో వారికి అందించి ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ శాసనసభ అభ్యర్థిగా ఉన్న తన మామయ్య మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని,ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు.మేకపాటి కుటుంబం ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు ఎంతో రుణపి ఉందని తమ కుటుంబాన్ని గెలిపించి రుణం తీర్చుకునే అవకాశం కల్పించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఆమెవెంట అక్కి ప్రమీలరెడ్డి,సుభాని,ఉప్పుటూరి హరి తదితరులు పాల్గొన్నారు.

## ఓబుల్‌రెడ్డి చేజర్ల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



**ఉదయగిరి,ఏప్రిల్30,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని గండిరెడ్డిపల్లి గ్రామంలో ఉదయగిరి మండల వైసీపీ కన్వీనర్ ఓబుల్‌రెడ్డి,వైసీపీ నాయకులు చేజర్ల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారు ఇంటింటికి తిరిగి ప్రజలతో మమేకమై వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు.ప్రజలందరికీ సుపరిపాలన అందాలంటే సంక్షేమ పథకాలు కొనసగాలి అంటే వైయస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సి న బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు.ముఖ్యమంత్రి కాబోయే జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి జరుగుతుంద న్నారు.ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని,ఎంపీగా విజయసాయిరెడ్డిని ఫ్యాన్‌గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వాఉ కోరారు.పట్టణాలలోనే కాకుండా గ్రామాల్లో సైతం వైసీపీకి యనలేని ఆధరణ చూపిస్తున్నారని,జనం గుండెల్లో జగన్మోహన్‌రెడ్డి ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాసులురెడ్డి,మన్నెం వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే పరిశ్రమలు తీసుకుని వస్తాం



**ముత్తుకూరు,ఏప్రిల్30,ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రాగానే పరిశ్రమలు తీసుకుని వస్తామని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు.ముత్తుకూరు మండలంలోని పటంపాలెం,ఈపూరు గ్రామాల్లో మండలపార్టీ అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పంటపాలెం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే పరిశ్రమలు తీసుకుని వచ్చి ఉద్యోగఅవకాశాలు కల్పిస్తామన్నారు.కంటైనర్ టర్మినల్ పోవడం వల్ల చాలామంది కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు.ఈ సారి భారీ మెజార్టీతో గెలుస్తామన్నారు.ఎక్కడికి వెళ్లినా మంచి స్పందన వస్తుందన్నారు.సర్వేపల్లి నియోజకవర్గాన్ని ఎవరు అభివృద్ధి చేసింది ప్రజలకు తెలుసుఅన్నారు.ఇప్పటికే ముత్తుకూరు మండలంలో వలసలు ఎక్కువైయ్యాయన్నారు.ప్రభుత్వ వ్యతిరేక విధానాల వల్లే వైసీపీని వీడి టిడిపిలో చేరుతున్నారన్నారు.తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి వరప్రసాద్‌కు ఒక ఓటు,నాకు ఒక ఓటు వేసి గెలిపించాలన్నారు.బిజేపి,జనసేన కూడా ముమ్మర ప్రచారం చేస్తున్నారని,నా గెలుపుకు వారి కృషి కూడా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కలిశెట్టి శేఖర్‌రెడ్డి,పల్లంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, రంగనాథం,మండలపార్టీ నాయకులు మునుకూరు రవికుమార్‌రెడ్డి,ఈదూరు రామ్‌ప్రతాప్‌కుమార్ రెడ్డి,మునిరెడ్డి, మల్లికార్జునయాదవ్, షఫీఉల్లా, అక్కయ్యగారి ఏడుకొండలు,దండు శ్రీనివాసులు, తిరుమలశెట్టి సతీష్‌కుమార్‌నాయుడు, కొత్తపల్లి రమేష్‌శర్మ,పల్లాల రవి తదితరులు పాల్గొన్నారు.

## విడవలూరు మండలంలో వైసీపీ నేతలు టీడీపీలోకి



**నెల్లూరు ఏప్రిల్ 30, ప్రభాతవార్త-వైద్యం** కోవూరు నియోజకర్గంలోని విడవలూరు మండల పరిధిలో ఉన్న చౌకిచర్ల,దండిగుంట, పెద్దపాళెం గ్రామాలకు చెందిన వైసీపీ నేతలు కొల్లు చిన్న వెంకయ్య, కన్నపరెడ్డి, ప్రశాంత్, నారు బాలయ్య, సాయిరాం, వెంకటేష్, వంశీ, హరికృష్ణ, సుబ్రమణ్యం, హరీంద్ర, వాసు, చంద్ర శేఖర్, పవన్‌లతోపాటు 200మంది నాయకులు, కార్యకర్తలు, మంగళవారం నగరంలోని మాగుంట లేఅవు ట్‌లో ఉన్న రాజ్యసభ సభ్యుడు, టీడీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో, తెలుగు దేశం పార్టీ కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికీ ప్రశాంతిరెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేమిరెడ్డిలతోనే కోవూరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందనే ఆలోచనతో తాము స్వచ్ఛందంగా టీడీపీలో చేరామని, వీపిఆర్లని ఖచ్చితంగా గెలిపించుకునేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.

## ఫెసిలిటేషన్ కేంద్రాల్లోనే పోస్టల్ బ్యాలెట్ ఓట్లు

**నెల్లూరు అర్బన్,ఏప్రిల్30,ప్రభాతవార్త** భారత ఎన్నికల సంఘం మార్గదర్శ కాల మేరకు ఎన్నికల విధుల్లో ఉద్యోగస్తులందరూ వారి నియోజకవర్గాల్లోని ఫెసిలిటేషన్ కేంద్రాల్లోనే పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. సర్వీ సు ఓటర్లకు ఏ నియోజకవర్గాల్లో ఓటు హక్కు ఉంటే ఆ నియోజకవర్గ కేంద్రాల్లోనే ఫెసిలిటేషన్ కేంద్రాల్లో మే 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు పార్లమెంట్ కు,అ సెంబ్లీకి రెండు ఓట్లు వేసేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. కందు కూరులోని ఓ.వి రోడ్డులో గల జడ్పీ బాలికల పాఠశాలలో 3కౌంటర్లు,కావలి జడ్పీ బాలుర పాఠశాలలో 5కౌంటర్లు,ఆత్మకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 6కౌంటర్లు,కోవూరు పిఆర్ఎన్ జడ్పి బాలికల హైస్కూల్లో 3కౌంటర్లు,నెల్లూరు సిటీ డికెబ్ల్యు కళాశాలలో 5కౌంటర్లు,నెల్లూరు రూరల్ నియోజకవర్గం విఆర్‌లా కళాశాలలో 8కౌంటర్లు,ఉదయగిరి ప్రభుత్వ జూ నియర్ కళాశాలలో 6కౌంటర్లు,సర్వేపల్లి నియోజకవర్గానికి క్యూబా ఇంజ నీరింగ్ కళాశాలలో 4కౌంటర్లు,ఇతర జిల్లాలలో ఓటు ఉన్న వారికి నెల్లూరు దర్గామిట్టలోని జడ్పి బాలుర హైస్కూల్లో 8కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఎన్నికల విధులకు హాజరవుతున్న ఉద్యోగులందరూ వారి వారి ని యోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో ఓటుహక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.85సంవత్స రాలు పైబడిన వృద్ధులు,వికలాంగులు ఇంటివద్దనే ఓటు హక్కు వినియోగించుకునేందుకు 1712మందికి ఫామ్12డి అందించామని, వీరు మే నెల 3నుండి 5వ తేదీ వరకు ఒకసారి,8నుండి 10వ తేదీ వరకు మరోసారి రెండు విడతల్లో ఇంటి వద్దనే పార్లమెంటు,అసెంబ్లీకి రెండు ఓట్లు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.మరింత సమాచారం కొరకు డిఇవో వెబ్‌సైట్‌ను గానీ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 0861 2331999,2324374,0861 2331626,2325025,08612331235,2325025 ఫోన్ నెంబర్లకు సంప్రదించవచ్చునన్నారు.

## వైఎస్ఆర్‌సిపిలోకి భారీగా చేరికలు



మర్రిపాడు, ఏప్రిల్30,ప్రభాతవార్త : ఆత్మకూరు నియోజకవర్గంలో పలు పార్టీల నుంచి వైఎస్ఆర్‌సిపిలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో ని మేకపాటి నివాసంలో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి తెలుగుదేశం, బియస్పీ, ఇతర పార్టీలకు చెందిన నాయకులు వైఎస్ఆర్‌సిపిలోకి చేరడంతో ఎమ్మెల్యే మేకపాటి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అంబేద్కర్ ఇండియా మిషన్ నాయకులు, బియస్పీ సభ్యులు నందా ఓబులేశు తమ మద్ధతుదారులతో కలిసి ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరడంతో వారిని సాదరంగా ఆహ్వానించారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు నరసాపురంలో గత 40సంవత్సరాలుగా తెలుగుదేశంపార్టీ నాయకుడు పోలంరెడ్డి హజరత్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేకపాటి సమక్షంలో వైసిపిలో చేరారు. మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో చిన్నమాచనూరు సర్పంచ్‌కటకం నర్సింహారావ్, గుంటుపల్లి రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో నాగరాజుపాడు గ్రామానికి చెందిన పలువురు నాయకులు వైసిపిలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఏఎస్‌పేట మండలం గుంపర్లపాడు గ్రామ నాయకులు సిరిగిరి వెంకటేశ్వర్లురెడ్డి, సర్పంచ్ వనిపెంట రంగారెడ్డి ఎంపిటిసి సభ్యులు ముడి స్వాతిల ఆధ్వర్యంలో 30 మైనార్టీ కుటుంబాలు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరారరు. అనంతసాగరం మండలం వైసిపి నాయకులు బత్రెడ్డి జనార్ధన్‌రెడ్డి ఆధ వ్ర్యంలో అనంతసాగరం టైలర్స్ యూనియన్ 60కుటుంబాలు వైసిపిలో చేరారు. ఆత్మకూరు మండలం జెసిఎస్ కన్వీనర్ వల్లనేని రాజేంద్ర ఆధ్వర్యంలో కరటంపాడుకు చెందిన టిడిపి నాయకులు ఫరీద్, అల్తాఫ్, జీలు, షేక్ చాంద్‌బాషా, పి.సాబ్జాన్, పత్తిపాటి చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, జ్యోతి వెంగయ్య, మాధవరావు, పెంచలయ్యలతోపాటు 25మంది కార్యకర్తలు వైసిపిలో చేరారు. ఆత్మకూరు నియోజకవర్గంబలోని అన్ని మండలాల నుంచి ఇతర పార్టీల నాయకులు జగనన్న సంక్షేమం నచ్చి వైసిపిలో చేరుతున్నారన్నారు. వారిని పార్టీకి సాదరంగా ఆహ్ వానించి పార్టీలో వారికి సముచిత స్థానం కల్పిస్తామని వారు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు.

## ప్రతి కుటుంబానికి జగనన్న ఇచ్చిన ఆస్తి చదువు



మర్రిపాడు,ఏప్రిల్30,ప్రభాతవార్త :బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివా సంలో బహుజనులు ఆత్మీయ సమా వేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మో హ న్‌రెడ్డి ప్రతి కుటుంబంలో చిన్నారులు చదువుకునేందుకు వారి తల్లులను ప్రో త్సహిస్తూ అమ్మఒడిని అందించారని, ప్రభుత్వ పాఠశాలలను నాడునేడు ద్వారా అభివృద్ధి చేశారని దీంతో మన రాష్ట్రంలో చదువుకునే వారి శాతం పెరిగిందన్నారు. మానిఫెస్టోలో జగనన్న 50శాతం దళితులు ఉండి దళితుల జనాభా 500పైగా ఉన్న వాటిని ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, ఆయన హామీ ఇస్తే తప్పక చేస్తారనే నమ్మకంతోనే నందా ఓబులేశు తదితరులు వైసిపి వెంట నడుస్తున్నారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి లో భాగస్వాములు అయ్యేందుకు అంబేద్కర్ ఇండియామిషన్ సభ్యులను కూడా భాగస్వాములను చేసుకోవాలని, రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. గతంలో అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ రానున్న రోజుల్లో చేయబోయే మంచిని చెబుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకునేలా ప్రపజలందరిని కోరాలని ఆయన సూచించారు.

## దొరువులపాలెంలో ఇంటింటి ప్రచారం

**ముత్తుకూరు,ఏప్రిల్30,ప్రభాతవార్త :** వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వైకాపా సీనియర్ నాయకులు దువ్వూరు విశ్వమోహన్‌రెడ్డి,మండలపార్టీ యూత్ అధ్యక్షులు దువ్వూరు తేజా రెడ్డి స్థానిక గ్రామస్తులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన పరిపాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని,ఎన్నికల మేనిఫెస్టోలను కూడా రిలీస్ చేయడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.కాకాణి గోవర్ధన్‌రెడ్డి అభివృద్ధి చేసి రూపురేఖలే మార్చారన్నారు.అభివృద్ధి అంటే ఇదే అని చూపిన వ్యక్తి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు.జిల్లాలో పున:విభజీకరణలో సర్వేపల్లి నియోజకవర్గాన్ని తిరుపతిజిల్లాలో కలపకుండా తన మంత్రి పదవిని కూడా త్యాగం చేశారన్నారు.కరోనా కష్టకాలంలో నియోజకవర్గ ప్రజలను అంటిపెట్టుకుని వారికి ఎలాంటి కష్టం వచ్చినా వారిని నేను అండగా ఉన్నానంటూ ముందుకొచ్చారు.ఈ కార్యక్రమంలో మీదురు సునంద,ఈశ్వరయ్య,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పు సరిదిద్దుతాం



**నెల్లూరు ఏప్రిల్ 30, ప్రభాత వార్త-వైద్యం గత** ఎన్నికల్లో వైసీపీకి ఓటుని వేసి తప్పు చేశామని, రా నున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించుకుని ఆ తప్పుని సరిదిద్దుకుంటామని ప్రజలే చెప్పడం చూస్తూంటే నాకు ఎంతో ఆనందం వేస్తోందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి, నగర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు సిం ధూర అన్నారు. మంగళవారం నగరంలోని 47వ డివిజనులో సింధూర ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డివిజన్‌లోని స్థానికులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని అర్థం అవుతోందన్నారు. 2024 జూలై తరువాత ఆ సమస్యలన్నీ తీరిపోతాయన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సమస్యలను తీర్చిన దాఖలాలే లేవన్నారు. టీడీపీ అది. కారంలోకి రాగానే చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తాడ న్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో నగర ఎమ్మెల్యేగా నారాయణని, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలని గెలిపించాలని ఆమె అభ్యర్థించారు.

## విజయకుమార్‌ని సన్మానించిన సోమశేఖర్‌రెడ్డి



**నెల్లూరు ఏప్రిల్ 30, ప్రభాత వార్త-వైద్యం** గతంలో నెల్లూరు జి ల్లా విద్యుత్‌శాఖలో, జిల్లా సూ ప రింటెండెంట్ ఇంజనీరుగా పని చే సిన కె విజయకుమార్, మంగళ వారం తిరుపతి జిల్లా కేంద్రం లోని, తిరుపతి కార్పొరేట్ కార్యాల యంలో చీఫ్ జనరల్ మేనేజర్‌గా పదవీ విరమణ చేశారు. విజయ కుమార్‌ని తిరుపతి కార్యాల యం లో, ఆ కార్యాలయ సిబ్బంది ఏర్పా టు చేసిన కార్యక్రమంలో నెల్లూరు జిల్లా, నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీరు ఏ సోమశేఖర్‌రెడ్డి పాల్గొని శాలువా కప్పి, పూల బొక్కేని అందచేసి ఆయనని ఘ నంగా సన్మానించాడు. ఆయనతో పాటు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ శివలు ఆయనకి శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందచేసి సత్కరించారు.

వార్త VAARTHA CLASSIFIEDS

FOR SALE

★ నెల్లూరు టౌన్‌లో రంగనాయకుల పేట నందు మూడు ఫ్లోర్స్ ఇల్లు అమ్మకానికి కలదు. రెడీ టు షిఫ్ట్. ఫోన్: 9010771444.
(Ro.No.4096)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## పేదల పక్షపాతి సిఎం వైఎస్ జగన్ మంత్రి కాకాణి



**పొదలకూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త** రాష్ట్రంలో పేద ప్రజలు అభివృద్ధి, రక్షణ, నిరంతర బాగోగులు చూసేది ఒక్క ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డేనని రాష్ట్ర చరిత్రలో వైసిపి ప్రభుత్వం వల్ల పేద ప్రజలు ఆర్థికంగా బలపడ్డారని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు మండలంలోని రత్నగిరి, శాంతి నగర్, మహమ్మదాపురం గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రాష్ట్రాన్ని పాలించిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల గురించి ఆలోచన చేయలేదన్నారు. రాష్ట్రంలో ఆరు కోట్ల మంది జనాభా ఉంటే అందులో 25 మందికి మాత్రమే మంత్రిగా అవకాశం ఉంటుందన్నారు. 25 మందిలో ఒకరిగా తనకు మంత్రి పదవి రావడం తన గ్రామస్తులందరికీ వచ్చినట్టేనని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజల ఓట్లు అడగడం కన్నా వారి ఆశీస్సులను పొందడానికి వచ్చానన్నారు. తన తండ్రి కాకాణి రమణారెడ్డి మొట్టమొదట స్కూల్ రత్నగిరిలో ఏర్పాటు చేశారని, ఈ గ్రామం నుంచి ఎందరో డాక్టర్లుగా విదేశాల్లో ఉన్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమ్మఒడి ఇస్తే జగన్ బాబు సొమ్మా అని ప్రశ్నించిన చంద్రబాబు, అధికారం కోసం ఇప్పుడు ఆయనే మాట మార్చి తాను ఇంట్లో ఇద్దరు పిల్లలు ఉన్నా ఇద్దరికీ ఇస్తానని చెబుతున్నాడన్నారు. చంద్రబాబు మాటలను నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు జడ్పిటిసి తెనాలి నిర్మల, మండల ప్రజాప్రతినిధులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## సామాన్యులకు కూడా ఉన్నత విద్యను అందించటమే లక్ష్యం



**నెల్లూరు,ఏప్రిల్30 ప్రభాతవార్త-విద్య** సామాన్యులకు కూడా అత్యల్ప ఫీజులతో ఉన్నతమైన విద్యను అందించటమే తమ విద్యాసంస్థల లక్ష్యమని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పొంగూరు శరణి నారాయణ, డాక్టర్ పొంగూరు సింధు నారాయణలు పేర్కొన్నారు. తెలంగాణాలో 10 ఫలితాలు విడుల అయిన సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్ధులకు మంగళవారం నగరంలోని స్థానిక నారాయణ ప్రధాన కార్యాలయంలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిధులుగా పాల్గొని తెలంగాణా విద్యార్ధులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్రం ఏదైనా , పరీక్షలు ఏవైనా తమ నారాయణ విద్యాసంస్థల్లో విద్యార్థులు అగ్రగామిగా నిలుస్థారని, ప్రస్తుతం తెలంగాణాలో విడుదలైన 10 ఫలితాల్లో తమ విద్యార్ధులు సాధించిన పలితాలే ఇందుకు ప్రత్యక్ష్య నిదర్శనమన్నారు. ప్రతి ఏడుమంది విద్యార్ధుల్లో ఒక్కరు 10కి 10 జిపిఏ సాధించారన్నారు. 12.5శాతం మంది విద్యార్థులు 10కి 10జిపిఏ సాధించి సత్తా చాటటం జరిగిందన్నారు. 9.8కిపైగా జిపిఏను 1707 మంది, 9.5ను 43శాతం విద్యార్థులు, 9కిపైన జిపిఏను 65శాతం మంది విద్యార్ధులు సాధించారన్నారు. అలాగే 32135మంది విద్యార్ధులు ఏ గ్రేడ్ సొంతం చేసుకున్నారని తెలిపారు. అలాగే 100శాతం ఉతీర్ణతను 65శాతం విద్యాసంస్థలు సొంతం చేసుకున్నాయన్నారు. నేటీ పోటీ ప్రపంచంలో పరీక్షలకు ఆన్‌లైన్స్‌లో నిర్వహిస్తున్నారని, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించటంలో భాగంగా స్కూల్స్ స్థాయిలను పెంచి తమ విదా ్యర్ధులకుకూడా ఆల్‌లైన్ పరీక్షలను నిర్వహించామన్నారు. ప్రతి అంశంపై అవగాహన కోసం ప్రతి ఒక్కరిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని, విద్యార్థుల తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని తెలిపారు. ప్రస్తుతం ఉత్తమ జిపిఏలు సాధించిన వారు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈడి కేఏ.పునీత్ తదితరులు పాల్గొన్నారు.

## వందే భారత్ రైలులో రూ.50 లక్షల నగదు పట్టివేత

**నెల్లూరు క్రైమ్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** ఎటువంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.50 లక్షలు నగదును నెల్లూరు ఆర్ పి ఎఫ్ పోలీసులు పట్టుకున్నారు.హైదరాబాదు నుండి నెల్లూరు వస్తున్న వందే భారత్ రైలులో ఇద్దరు వ్యక్తులు రూ.50 లక్షలు నగదు తరలిస్తున్నారనే సమాచారంతో ఆర్పిఎఫ్ పోలీసులు తనిఖీ చేయగా పవన్,కుమార్ అనే వారి వద్ద నగదును పట్టుకున్నారు.పట్టుకున్న నగదును స్థానిక సి ఆర్ పి పోలీసులకు అందజేశారు.ఎటువంటి రసీదులు లేకపోవడంతో ఆ నగదును ఆదేపన్ను శాఖ అధికారులకు వారు అప్పచెప్పారు.అయితే ఈ విషయాన్ని స్థానిక సిఆర్‌పి పోలీసులు గోప్యంగా ఉంచడం పలు అనుమానాలకు తావిస్తోంది.నగదు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు ఒకరు హైదరబాద్ కు చెందిన వారు గాక మరొకరు నెల్లూరుకు చెందిన వారిగా పోలీసులు టుర్తించారు.వీళ్ళిద్దరూ జిల్లాలోని ప్రాంతానికి చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యే మనుషులుగా భావిస్తున్నారు.

## హోమ్ ఓటింగ్ ప్రక్రియను పటిష్టంగా చేపట్టండి-రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్



**నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మే నెల 2వ తేదీ నుంచి చేపడుతున్న హోమ్ ఓటింగ్ ప్రక్రియను పటిష్టంగా చేపట్టాలని నెల్లూరు సిటీ నియోజకవర్గ-117 ఎన్నికల రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ సూచించారు.కార్పొరేషన్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ విభాగంలో ఎన్నికల సెక్టార్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్.ఓ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 160 మంది ఓటర్లు హోమ్ ఓటింగ్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోనున్నారని తెలిపారు.వారంతా వారి గృహాల్లోనే ఉండి ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రణాళికలు సిద్దం చేసామని వివరించారు.ఓటింగ్ ప్రంరకియ నిర్వహణకు అవసరమైన రూట్ మ్యాప్ ను సిద్ధం చేయాలని సూచించారు.5 మంది ఎన్నికల అధికారులకు సెక్టార్ ల వారీగా బాధ్యతలు అందించి,ఓటర్లను వారి గృహాల్లో కలిసి ఓటు హక్కు వినియోగం గురించి ముందుగానే తెలియజేయాలని ఆర్.ఓ సూచించారు.ఓటర్ల గృహాలను మార్క్ చేస్తూ నిర్దిష్టమైన రూట్ మ్యాప్ ను ముందస్తుగా రైపొందించుకుని ప్రణాళికా బద్దంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

## యువత భవితే నా లక్ష్యం



**నెల్లూరు ఏప్రిల్ 30, ప్రభాతవార్త-వైద్యం** యువతకి బంగారు భవితను అందించడమే నా లక్ష్యమని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి, నగర ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ పేర్కొన్నాడు. మంగళవారం నగరంలోని 3వ డివిజనులో నారాయణ ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు ఇచ్చి వారి తల్లిదండ్రుల ఆకాంక్ష నెరవేర్చుతానన్నాడు. ఈ డివిజనులో నివసించే వారి సగటు ఆదాయం చాలా తక్కువగా ఉందన్నాడు. వీరి ఆదాయం పెరిగేందుకు ప్రభుత్వం చేయూతనివ్వాలన్నాడు. నిరుపేదల అభివృద్ధికి వారు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలన్నాడు. 2014 నుంచి 19వరకు టీడీపీ హయాంలో జరిగిన పనులు తప్ప నగరంలో మరొక్క అభివృద్ధి పని కూడా జరిగిన దాఖలాలే లేవన్నాడు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు స్కిల్ డెవలప్‌మెంటు కేంద్రాలను ఏర్పాటు చేస్తానన్నాడు. యువతకి ఉద్యోగాలు రావాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాలన్నాడు. మే 13న జరిగే ఎన్నికల్లో నన్ను నగర ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరు ఎంపీగా గెలిపించాలని కోరాడు. అధికారంలోకి రాగానే నగరాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామన్నాడు.

